ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 21
సంచిక : 129
పేజీలు : 3
బుధవారం, జనవరి 28, 2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



# త్రిముఖ పోరు..?

## -కాపురం చేసిన పార్టీలు సొంత ఎజెండా

టి మీడియా , జనవరి 27: ఖమ్మం రూరల్ :కొత్తగా ఏర్పడ్డ ఏదులాపురం మున్సిపాలిటీలోని 32 వార్డుల్లో తమ సొంత జెండాతో పోరులో దిగబోతున్నాయి. ఇప్పటివరకు కలిసి ఉన్న కాంగ్రెస్ మరియు సిపిఐ పార్టీలు ఎవరికి వారే సొంత యజెండాతో పోరుకు సై అంటున్నారు, అదేవిధంగా బి ఆర్ ఎస్ మరియు సిపిఎం పార్టీలు ఎప్పటిలాగే స్థానిక గ్రామపంచాయతీ ఎలక్షన్లో ఎలాగైతే కలిసి ఎన్నికలలో పాల్గొన్నాయి అదే దోరణి తో మళ్లీ తిరిగి ఏదులాపురం మున్సిపాలిటీ లో పరిధిలోని 32 వార్డులలో రెండు పార్టీలు కలసి పోటీ చేయాలని ముందుకు వెళ్తున్నాయి ,ఈ విధంగా చూసుకుంటే త్రిముక పోరు తప్పదని ఊహగానాలు వినిపిస్తున్నాయి. అంతేకాకుంట ప్రస్తుతం ఏదులాపురం మున్సిపాలిటీ చైర్మెన్ పీఠం ఎస్సీ మహిళ రిజర్వుడు కావటం తో ఎస్సీ మహిళ స్థానంలో గెలిచిన మహిళ కి కైవసం అవుతుందా లేక జనరల్ స్థానం లో ఎస్సీ మహిళ లను కులాంతర వివాహం చేసుకున్న ఆర్థికంగా మరియు తమ సామాజిక వర్గాలతో బలంగా ఉన్న భర్తలు తమ భార్యలకు చైర్మెన్ పీఠం దకించుటకు ప్రయత్నాలు చేస్తున్నారని ఉహాగానాలు వినిపిస్తున్నాయి, 32 వార్డులో ఎస్టీ -3 , బీసీ -6, ఎస్సీ -7, జనరల్ -16 కావటంతో అర్హత కలిగిన ఆశావకులు పీఠం దకించుటకు ఇంకా సులభతరం అని భావిస్తున్నారు.

# ఎన్నికలకు ఏర్పాట్లు..

## - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**టీ మీడియా,జనవరి27, ఖమ్మం:**జిల్లాలో మునిసిపల్ ఎన్నికలు స్వేచ్ఛ, న్యాయబద్ధంగా నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. రాష్ట్రంలో 7 మునిసిపల్ కార్పొరేషన్లు, 116 మునిసిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ మంగళవారం నోటిఫికేషన్ జారీచేసినట్లు కలెక్టర్ తెలిపారు. దీనిలో భాగంగా జిల్లాలోని 5 మునిసిపాలిటీలు (ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి) లలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికలు జరగనున్న 5 మునిసిపాలిటీల్లో ఎలక్టోరోల్ సంబంధ 417 అభ్యంతరాలు రాగా, అన్నిటినీ పరిష్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 5 మునిసిపాలిటీల్లో 117 వార్డులు ఉన్నట్లు, 242 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుచేసినట్లు తెలిపారు. సత్తుపల్లి మునిసిపాలిటిలో 28830, మధిరలో 25679, వైరా లో 24689, ఏదులాపురంలో 45256, కల్లూరు మునిసిపాలిటీలో 18866 వ ం ం ది ఓటర్లుతమఓటుహక్కువినియోగించుకొనున్నట్లు తెలిపారు.ఎన్నికల నిర్వహణకు 55 మంది ఆర్వో లు, 55 మంది ఏఆర్వో లు, 291 మంది పిఓ లు, 948 మంది ఓపిఓ లు, 26 మంది జోనల్ అధికారులు, 10 ఫ్లయింగ్ స్క్వాడ్, 10 ఎస్ఎస్టి టీములు సిద్ధం చేశామన్నారు. ఎన్నికల ఖర్చు నిఘాకు 5 గురు వ్యయ పరిశీలకులను , 2 సభ్యుల అకౌంటింగ్ టీములతో నియమించామన్నారు. డిస్ట్రిబ్యూషన్, రిషిప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను గుర్తించి, అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు ఏదులాపురం మునిసిపాలిటీలో 13, కల్లూరు లో 7, మధిర లో 8, సత్తుపల్లి లో 8, వైరా మునిసిపాలిటీలో 7 మొత్తం 43 నామినేషన్ స్వీకరణ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ కేంద్రాల్లో, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు ఏదులాపురానికి 166, కల్లూరు కు 96, సత్తుపల్లి కి 113, మధిర కు 106, వైరా కి 99 బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసినట్లు తెలిపారు. 5 మునిసిపాలిటీల్లోని 242 పోలింగ్ కేంద్రాల్లో 25 సెన్సిటివ్, 33 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి, భద్రతా చర్యలు పటిష్టం చెందినట్లు కలెక్టర్ అన్నారు. పటిష్ట భద్రత చర్యలు చేపడుతున్నట్లు, 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి వెంటనే అమలులోకి వస్తుందని కలెక్టర్ అన్నారు. ఎన్నికలు స్వేచ్ఛ గా, న్యాయబద్ధంగా, ప్రశాంతంగా నిర్వహణకు అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ అన్నారు.



# ప్రగతిశీల నగరంగా ఖమ్మం

## -మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



టీ మీడియా ,జనవరి 27 , ఖమ్మం:ప్రశాంత, పచ్చని, ప్రగతిశీల నగరంగా ఖమ్మం రూలకల్పనకు అన్ని చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక 36వ డివిజన్ లో 63 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న రజక భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన, రూ. 2.43 కోట్ల వ్యయంతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనానికి మంత్రివర్యులు ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి, నగరంలో అన్ని మౌళిక సదుపాయాల కల్పన చేస్తున్నట్టు తెలిపారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్స్, సిబ్బందిని పెంచి, 12 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజారోగ్యం కోసం పట్టణ పీ.హెచ్.సీ. ల ఏర్పాటు చేశామన్నారు. పట్టణ పి.హెచ్.సి. లతో జిల్లా కేంద్ర ఆసుపత్రికి లోడ్ తగ్గుతుందని అన్నారు. ఆరోగ్య కేంద్ర సేవలు పూర్తి స్థాయిలో వినియోగించుకుంటే మధ్య తరగతి, పేద వారికి ఉపయోగం కలుగుతుందని అన్నారు. కోట్ల రూపాయలు ఉన్నా రహదారులు ఇరుకుగా ఉంటే ఏమి ఉపయోగం లేదని, జనాభాకు తగ్గట్టు రహదారుల విస్తరణ చేస్తే, వ్యాపారం బాగా ఉంటుందని, విలువ పెరుగుతుందని, నగరం అందంగా తయారవుతుందని తెలిపారు. రోడ్ల విస్తరణతోనే మీ ఆస్తులకు విలువ ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవని మంత్రి అన్నారు. కస్బా బజార్ విస్తరణతో బ్రాండెడ్ షో రూమ్ లు వచ్చాయని తెలిపారు. చుట్టుపక్కల జిల్లాల వారు ఖమ్మం లో నివసించేలా మౌళిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. విస్తరణలో కోల్పోయిన వారికి అన్ని విధాలా న్యాయం చేస్తామని అన్నారు. ఖమ్మం నగరంలో అన్ని కులాలు, వర్గాల వారు సామరస్య జీవనం ఉండేలా ఖమ్మం నగరాభివృద్ధి చేయాలని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ల పనితీరుపై విమర్శలు







**టీ మీడియా ,జనవరి 27, భద్రాచలం టౌన్ :** ఆసుపత్రి కి ఉదయం 9 గంటలకు వచ్చి సాయంత్రం 4 గంటల వరకు అందుబాటులో ఉండాల్సిన వైద్యులు, మధ్యాహ్నం 12 గంటల వరకే ఉంటున్నారు అని సమాచారం. సమయానికి వచ్చి బయోమెట్రిక్ ముద్ర వేసుకొని వెళ్ళిపోతాము. ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారం పని చేయవలసిన అవసరం మాకు లేదు, అంతా మా ఇష్టం, ఎవరు ఎన్ని చెప్పినా మా తీరు మారదు అనే విధంగా కొంతమంది డాక్టర్ లు వ్యవహరిస్తున్నారే తప్ప పేద ప్రజలకు మేలు చేద్దాం అనే భావన వీసమెత్తు లేకపోవడం విచారించదగ్గ విషయం. ఏ డాక్టర్ ఎప్పుడు వస్తాడో, ఎప్పుడు తన ప్రైవేట్ క్లినిక్ కి వెళ్ళిపోతాడో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ అంబులెన్స్ ల నిర్లక్ష్యం కారణంగా ప్రైవేటు అంబులెన్స్ లు విపరీతంగా దోచుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ' గిరిజన' ప్రజల సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన ఈ పెద్దాసుపత్రి సరైన వైద్య సేవలు అందించక పేద గిరిజన, బడుగు బలహీన వర్గాల ప్రజలను పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేయడం వలన ఆస్తులు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. అదృష్టం కొద్ది 200 పడకల ఆసుపత్రిగా ఉన్న, అనేకమంది స్పెషలిస్ట్ డాక్టర్లు ఉన్నా, 24 గంటలు వైద్య సేవలు అందుతున్నాయని చెప్పిన అదంతా నీటి మీద రాతలు లాగే కనిపిస్తున్నాయి. ఆసుపత్రిలో ఉన్న డాక్టర్లందరూ ఎక్కడెక్కడ డ్యూటీ చేస్తున్నారు, ఎమర్జెన్సీ బ్లాక్ లో డ్యూటీలు చేస్తున్నారా లేదా,

### సూపరింరెండెంట్ సార్ దృష్టి పెట్టండి..

చెవిటి వాని చెవిలో శంఖం ఊదినట్లు అన్న సామెతలా ఉంది భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలోని కొంతమంది డాక్టర్ల తీరు. ఆసుపత్రి అధినాయకుడు ఎంత మొత్తుకున్నా కొంతమంది డాక్టర్లు సిబ్బంది తీరు వర్ణించలేనిది. డాక్టర్లను దేవునితో సమానంగా భావిస్తారు, వైద్యో నారాయణ హరి అని సంబోధిస్తారు. ప్రజల కోసం పనిచేయాల్సిన కొంతమంది వైద్యులు కమిషన్ల కోసం కక్కుర్తి పడి ఓ ప్రైవేటు కార్పోరేట్ మాఫియా స్థాయి ఆసుపత్రికి స్కానింగ్, ఈసీజీ, ఎక్స్?రే లకు పంపించడం వీరి యొక్క పరా కాష్టకు ప్రతిరూపం. అనేకమంది స్పెషలిస్ట్ డాక్టర్లు ఉన్నా ఆ స్థాయి వైద్యం అందని ద్రాక్షగా మిగిలింది. సమయపాలన పాటించం అనే విధంగా ఉంది.

ఏది ఏమైనా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, ఆసుపత్రి సూపరింటెండెంట్ లు పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయకపోతే పేద ప్రజలకు ఈ ఆసుపత్రి పై నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉన్నది.

మిగతా 3లో

## ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్ చోరీ



**టీ మీడియా ,జనవరి 27,టేకులపల్లి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని పెట్రాంచెలక సమీపంలో గల 25 కె.వి ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్‌ను గుర్తు తెలియని వ్య?క్తులు చోరీ చేశారు. గ్రామ సమీప చేనులో 25 కె.వి ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ట్రాన్స్? ఫార్మర్?ను పగులగొట్టి అందులోని కాపర్ వైర్?ను చోరీ చేశారు. ఈ ఘటనపై టేకులపల్లి ఏఈ హాట్కర్ దేవా బోడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవలే ముత్యాలంపాడు క్రాస్ రోడ్ సమీపంలో కూడా ట్రాన్స్? ఫార్మర్? కాపర్ వైర్ ను దొంగ?లు అప?హ?రించుకుపోయారు. కాపర్ వైర్ దుండగులను పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు.



## భక్తుల తాకిడికి అనుగుణంగా ఏర్పాటు

**టీ మీడియా ,జనవరి 27,భద్రాచలం:** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో భక్తుల రద్దీ సమయంలో భక్తులకు సులభతరంగా దర్శనం ప్రసాదాలు లభించేలా మార్పులు చేర్పులు చేపట్టేందుకు దేవస్థానం ఈవో కే.దామోదర్ రావు పలు చర్యలు చేపట్టారు. మంగళవారం ఆయన తమ సిబ్బందితో కలిసి ఆలయ పరిసరాల్లో మార్పులు చేర్పులు చేపట్టేందుకు అనువైన ప్రదేశాలను పరిశీలించారు.ప్రధానంగా వారాంతపు సెలవులలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అదనపు ప్రసాదాల కౌంటర్లు, ఉచిత క్యూలైన్లలో మార్పులు చేసేందుకు ప్రాథమిక పరిశీలన నిర్వహించారు. ఈ సమయంలో ఆయన వెంట దేవస్థానం ఇంజనీరింగ్ విభాగం ఈ ఈ వి రవీంద్రనాథ్, ఏ ఈ ఓ శ్రవణ్ కుమార్ తదితరులు ఉన్నారు.



## చెరువు కట్టపై నాటిన ఈత మొక్కల పీకివేత

### -బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**టీ మీడియా ,జనవరి 27, తిరుమలాయపాలెం** :తిరుమలాయపాలెం మండలం, దమ్మాయిగూడెం గ్రామం లో
గ్రామ పర్యావరణ పరిరక్షణలో భాగంగా గతంలో చెరువు కట్ట వెంట నాటిన ఈత చెట్ల మొక్కలను కొందరు వ్యక్తులు పీకివేయడం దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత పొన్నం రాజశేఖర్ ఆధ్వర్యంలో చెరువుకట్టపై నాటిన ఈత మొక్కలను పీకి వేయటంతో చర్చనీయాంశంగా మారింది.విషయంపై దమ్మాయిగూడెం ఉపసర్పంచ్ పున్నం రాజశేఖర్ వివరణ : అవి చెత్తలో పిచ్చిముక్కలకు కనిపిస్తున్నాయని తొలగించడం జరిగిందని తెలపడంతోఆ మొక్కలు గత ఐదు సంవత్సరాల క్రితమే వేయడం జరిగిందని అవి చిన్న మొక్కలని మీకు కనిపించడం లేదని వివరణ కోరగా అతను సరైన సమాధానం చెప్పలేదు.

## బైక్ ను దొంగలించిన దుండగులు..



**టీ మీడియా,జనవరి27, సింగరేణి(కారేపల్లి):**సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామానికి చెందిన వాంకుడోత్ కృష్ణ తండ్రి పేరు గన్య తన వ్యవసాయ పనుల దృష్ట్యా పొలంలో వ్యవసాయ పనులు చేస్తూ తన టూ విల్లర్ గ్లామర్ బ్లూ కలర్ బైక్ నెంబర్ టీ స్ 04 ఫ్ ఏ 1431 ను కారేపల్లి నుండి ఇల్లందు వెళ్లే మార్గమధ్యలో తన పొలం సమీపంలో రోడ్డు పక్కన పార్కింగ్ చేశాడు. తన పనులను ముగించుకొని ఇంటికి వచ్చే క్రమంలో బైక్ ను చూడగా అక్కడ లేకపోవడంతో తమకు తెలిసిన వారు ఎవరైనా తీసుకువెళ్లార అని అందరికీ సమాచారం ఇవ్వగా ఎవరు తీసుకెళ్లలేదు అని తెలుసుకుని బైక్ ను దొంగలు అపహరించినట్లు తెలుసుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.



## రిటైర్మెంట్ బెనిఫిట్స్ విడుదల చేయాలి

### -సిఐటియు డిమాండ్

**టీ మీడియా ,జనవరి 27,భద్రాద్రి కొత్తగూడెం:** రిటైర్డ్ అయిన అంగన్వాడీ టీచర్లు హెల్పర్లకు ప్రభుత్వం చెల్లించవలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ తొమ్మిది నెలలుగా పెండింగ్లో ఉన్నాయని ఆ నిధులను వెంటనే విడుదల చేసి రిటైర్డ్ అయిన టీచర్లు హెల్పర్లకు చెల్లించాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా ఐసిడిఎస్ డిడబ్ల్యుఓకి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్డ్ అయి తొమ్మిది నెలలు అవుతున్నప్పటికీ వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించకుండా ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.రిటైర్డ్ అయిన అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అటు జీతము లేక ప్రభుత్వము ఇస్తామన్న బెనిఫిట్స్ ఇవ్వక కుటుంబాల పోషణ జరగక మానసిక క్షోభను అనుభవిస్తున్నారని సిఐటియు నేతలు డిడబ్ల్యు దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను రాష్ట్ర అధికారులకు తెలియజేసి తక్షణ వారి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని డి డబ్ల్యూ హామీ ఇచ్చారు. అదేవిధంగా పీఎం శ్రీ అంగన్వాడీ కేంద్రాల్లోని అమలు చేయాలని కోరారు. పీఎం శ్రీ పథకం వల్ల అంగన్వాడీ కేంద్రాల్లో ఉండవలసిన 0-5సంవత్సరాల పిల్లలు ప్రాథమ్నిక పాఠశాలల్లో వుంటారని, దీని ఫలితంగా అంగన్ వాడీ కేంద్రాలు పూర్తీగా నిర్వీర్యం గురవుతాయని పేర్కొన్నారు.పియంశ్రీ కి వచ్చేనిధులు ఐసిడిఎస్ ద్వారా అంగన్ వాడీకేంద్రాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో సంగానికి పేగా హెల్పర్, టీచర్ పోస్టులు ఖాళీగా వున్నాయని వాటిని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీటీచర్స్ ఉహెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, జిల్లా నాయకురాలు రమ్య, రమాదేవి, నాయకులు ఝాన్సీ, ఆకుల సీత తదితరులు పాల్గొన్నారు.



## మేడారంకు బస్సులు ప్రారంభించిన డి.ఎస్.పి

**టీ మీడియా ,జనవరి 27పాల్వంచ:** మేడారం జాతర సందర్భంగా పాల్వంచ బస్టాండ్ నుండి మేడారం వరకు వెళ్ళు ప్రయాణికుల సౌకర్యార్థం బస్సులను పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ మంగళవారం ప్రారంభించారు. పాల్వంచ నుండి మేడారంకు 150 కిలోమీటర్ల దూరంకి గాను పెద్దలకు రూ.310, పిల్లలకు రూ.170 టికెట్ ఛార్జితో మహిళలకు ఆధార్ కార్డు చూపించి ఉచితంగా ప్రయాణించ వచ్చని తెలిపారు.మేడారం వెళ్ళు భక్తులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగపరచుకోవాలని భద్రాచలం డిపో మేనేజర్ జంగయ్య కోరారు. ఈ కార్యక్రమంలో మధిర డిపో మేనేజర్ రామయ్య, కొత్తగూడెం డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి, చీఫ్ ఇన్స్పెక్టర్ విజయ శ్రీ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాంకుమార్, సామాజిక సేవా కార్యకర్త యడ్లపల్లి శ్రీనివాసరావు , ఇజ్రాయిల్ ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రిడ్జి ని ఢీకొన్న బైక్.. వ్యక్తి కి గాయాలు



**టీ మీడియా ,జనవరి 27, భూర్గంపాడు :** ముసల మడుగు బ్రిడ్జి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. మణుగూరు వైపు వెళ్లుతున్న ద్విచక్ర వాహనం బ్రిడ్జిని రెట్టింపు వేగంతో ఢీకొన్న సంఘటన లో ప్రాణహాని లేకుండా డ్రైవర్ గాయాలతో బయటపడ్డాడు. స్థానిక సర్పంచులు, స్థానికుల సహాయంతో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మణుగూరు నివాసి అయిన ఆ వ్యక్తి అధిక వేగంతో బ్రిడ్జి వైపు వెళ్తూ కంట్రోల్ తప్పి బ్రిడ్జిని ఢీకొట్టాడు.

## ఇసుక మాఫియా సర్పంచ్ వినతిపత్రం



**టీ మీడియా ,జనవరి 27, భూర్గంపాడు** : తాళ్ళగొమ్మురులో అక్రమ ఇసుక దందాను అడ్డుకోవడానికి స్వయంగా ఆ గ్రామ సర్పంచ్ కృష్ణవేణి తహశీల్దారు ప్రసాద్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. రాత్రివేళలో గోదావరి నది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు, రాత్రి వేళల్లో ఇసుక వాహనాల శబ్దాలకు గ్రామ ప్రజలకు నిద్ర కూడా కరువైంది అని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు.



## వారానికి 5 రోజుల పనిదినాలు అమలు చేయాలి

### -బ్యాంక్ యూనియన్ నిరసన



**టీ మీడియా ,జనవరి 27 , ఖమ్మం:**బ్యాకింగ్ వ్యవస్థలో 5 రోజల పనిదినాలు అమలు చేయాలని కోరుతూ, (యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ 9 ఉద్యోగ సంఘాలతో కలిసి మంగళవారం ఖమ్మం నగరంలోని ఎస్ బి ఐ మెయిన్ బ్రాంచ్ వైరా రోడ్ ఖమ్మం ఎదుట నిరసన తెలిపారు.ముందుగా ఉద్యోగులు అందరూ నిరసన కార్యక్రమంలో భాగంగా వైరా రోడ్ ఖమ్మంలో ర్యాలి నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఖమ్మం జిల్లా లో ఉన్న అన్ని బ్యాంక్ బ్రాంచిల నుండి 500 మందికి పైగా ఉద్యోగులు పాల్గొన్నారు.ఈ సమ్మెను ఉద్దేశించి యు ఎఫ్ బి యు నాయకులు మాట్లాడుతూ.. దాదాపు 10 సంవత్సారాల నుండి పెండింగ్ లో వున్న 5 రోజల పనిదినాలు అదే డిమాండును పలుమార్లు కేంద్ర ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందన్నారు. ఈ మధ్య కాలంలో 2024 లో అమలు అయిన 12వ వేతన సవరణ బప్పందంలో కూడా 5 రోజుల పని దినాలును చేర్చడం జరిగిందన్నారు. ఈ అంశంపై ఐ బి ఎ తొ పలు మార్లు సమావేశం జరిపి, అమలు విషయాలను డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్సియల్ సర్వీసెస్ కు పంపించడం జరిగిందన్నారు. ఈ సమ్మెను ఉద్దేశిస్తూ యూ ఎఫ్ బి యూ నాయకులు షేక్. ఇబ్రహీం, రాంబాబు. రాజేష్, శివకుమార్, శ్రీకాంత్ కృష్ణారెడ్డి, మంగయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సమ్మెకు ట్రేడ్ యూనియన్ నాయకులు, సీఐటీయూ కళ్యాణం వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ సింగ్ నర్సింహరావు, సీతామహాలక్ష్మి, సంఘీభావం తెలిపారు.

## పాత ప్రభుత్వాసుపత్రిలో నామినేషన్ల స్వీకరణ



**టీ మీడియా,జనవరి27, మధిర** :మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా బుధవారం నుండి ప్రారంభం కానున్న నామినేషన్ల దాఖలుకు గాను పట్టణంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి భవనంలో ఏర్పాటు చేసినట్లు కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులకు సంబంధించి నామినేషన్లను ఇక్కడే తీసుకోవడం జరుగుతుందని రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు గమనించాలని కోరారు. ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు.



## ఇటుక బట్టీలో బాల కార్మికుల గుట్టు రట్టు

### -చైల్డ్ వెల్ఫేర్ అధికారుల దాడులు



**టీ మీడియా,జనవరి27, సింగరేణి (కారేపల్లి):**ఖమ్మం జిల్లా సింగరేణి మండలం ఉట్కూరు స్టేజి వద్ద నిర్వహిస్తున్న ఇటుక బట్టీలపై ఖమ్మం డివిజన్ చైల్డ్ వెల్ఫేర్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఇటుక బట్టీల్లో బాల కార్మికుల వినియోగం జరుగుతున్నట్టు అధికారులు గుర్తించారు.తనిఖీల్లో భాగంగా ఇద్దరు బాల కార్మికులను రక్షించి, వారిని స్థానిక పోలీస్ స్టేషన్?కు తరలించి విచారణ చేపట్టారు. చైల్డ్ వెల్ఫేర్ అధికారుల ఫిర్యాదు మేరకు బాలల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం కారేపల్లి ఎస్సై బైరు గోపి ఇటుక బట్టి యజమాని పాకాలపాటి దామోదర్? రావు పై కేసు నమోదు చేశారు.బాల కార్మికులతో వెట్టి చాకిరి చట్టరీత్యా నేరమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. రక్షించబడిన బాలులను తదుపరి సంరక్షణ, పునరావాసం కోసం బాల సంరక్షణ కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు.